17 నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,23 ఏప్రిల్ 2024

నూజివీడు నియోజకవర్గంలో వైసిపికి భారీ షాక్!

నారా లోకేష్ సమక్షంలో 40 మంది టిడిపిలో చేరిక

అమరావతి/నూజివీడు, మేజర్ న్యూస్ : నూజివీడు నియోజకవర్గంలో వైసిపికి భారీ షాక్ తగిలింది. ఎమ్మెల్యే, నూజివీడు టిడిపి అభ్యర్థి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో 40 మంది ప్రస్తుత ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీ, కౌన్సిలర్లు, వైసీపీ బీసీ, ఎస్సీ, యూత్ సెల్ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉండవల్లి నివాసంలో వీరందరికీ యువనేత పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ... జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకోవడానికి ప్రతిఒక్కరూ కలసి రావాలని అన్నారు. కొత్తగా చేరినవారు వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషిచేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో తులిమిల్లి కృష్ణకుమారి, తులిమిల్లి రంగారావు, చీలి లక్ష్మి, చీలి అర్జప్ప, సాయిల పంగిడయ్య, మనికల వెంకటేశ్వరరావు, తాలకొండ నాగరాజు, తాలకొండ వెంకటేశ్వరరావు, పిన్నిబోయిన పంగిడయ్య, మనికల పొన్నయ్య, వలసపల్లి నారాయణ మూర్తి, కూరపాటి సత్యనారాయణ, వలసపల్లి పూర్ణచంద్రరావు, రాయల సూర్య నారాయణ, కురకుల ఏడుకొండలు, కాజా రాంబాబు, చెన్ను నాగయ్య, నీలం నల్లయ్య, వేమారెడ్డి చిట్టిబాబు, కాజా కిషోర్, కాజా పోతురాజు, పాలకుర్తి కోటయ్య, సోలా లక్ష్మీదుర్గ, ముడి తిరుపతిరావు, బత్తుల మాధవరావు, చలసాని భాస్కర్, చల్లగుల్ల నాగాంజనేయులు, పెనుగంటి నాగేశ్వరరావు, నత్తా నాగేశ్వరరావు, రెంటపల్లి సాయి కుమారి, రెంటపల్లి రాజ్ కుమార్, బుర్రి సుధాకర్, కత్తుల కిషోర్ కుమార్, కోలవెంటి ప్రేమ్ చంద్ తదితరులు ఉన్నారు.

టీడీపీ ఎంపి అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్

నామినేషన్ దాఖలు

- ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుండి భారీ సంఖ్యలో టిడిపి,జనసేన, బిజెపి నేతల హాజరు

ఏలూరు,మేజర్‌న్యూస్: ఏలూరులో టిడిపి జనసేన బిజెపిల ఉమ్మడి ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. ఏలూరు పార్లమెంటరీ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలనుండి ఆ పార్టీలఅభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు వందలాది వాహనాల లో భారీగా తరలివచ్చారు.ముందుగా పుట్టా మహేష్ యాదవ్, తదితర నాయకులు ఏలూరు పాత బస్టాండ్ వద్దకు చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు..అనంతరం జనసేన,తెలుగుదేశం,బిజేపీపార్టీల మహిళలు వారికి హారతులిచ్చారు. .ఉమ్మడి పార్టీల నాయకులు పెద్ద ఎత్తున చేరుకుని భారీ గజమాలలతోఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాత బస్టాండ్ వద్ద నుండి భారీ ర్యాలీగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బయలుదేరారు.కూటమికి మద్దతుగా ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నా రు.ఈ సందర్భంగా ఏలూరు నియోజకవర్గ ప్రజలు ప్రతి ఒక్కరూ కూడా తమ రెండు అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఏలూరు పార్లమెంటు ఎంపీగా పుట్టా మహేష్ యాదవ్‌ని,ఎమ్మెల్యేగా బడేటి చంటిని గెలిపించాలని కోరారు. అనంతరం కలెక్టర్ ఆఫీస్ లో నామినేషన్ దాఖలు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి లుగా టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఏలూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు, పోలవరం కూటమి అభ్యర్థి చిర్రి బాలరాజు, బిజెపి నాయకులు అంబికా కృష్ణ,మాలతీ రాణి, టిడిపి నాయకులు మధ్యాహ్నపు బలరాం, తదితర అనేక మంది హాజరయ్యారు.

చింతలపూడి టిడిపి అభ్యర్థి

సొంగ రోషన్ కుమార్ నామినేషన్

భారీగా తరలివచ్చిన ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు

చింతలపూడి, మేజర్‌న్యూస్: చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా సొంగా రోషన్ కుమార్ సోమవారం చింతలపూడి తహసీల్దార్ కార్యాలయంలో చింతలపూడి నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, జంగారెడ్డిగూడెం ఆర్డీఓ ఏ.అద్దయ్యకు నామినేషన్ పత్రాన్ని దాఖలుచేశారు. తొలుత జంగారెడ్డిగూడెం గురవాయి గూడెంలోని మద్దిఆంజనేయ స్వామి ఆలయంలోపూజలు నిర్వహించారు. అక్కడ నుండి రంగాపురం, ఉప్పల వారి గూడెం, కే గోకవరం, పాశ్చా నగరం, పరగడవరం, ఫాతిమాపురం అడ్డరోడ్డు నుండి చింతలపూడి లోని తాసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. భారీగా ట్రాక్టర్లు, కార్లు, మోటారు సైకిళ్ళర్యాలీతో సొంగ రోషన్ కుమార్ చేరుకు న్నారు. ఆయన వెంట తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్యే గంటా మురళి రామకృష్ణ, మాటూరి వెంకట రామయ్య, పార్టీ సీనియర్ నాయకులు జగ్గవరపు ముత్తారెడ్డి, జనసేన నాయకులు మేకా ఈశ్వరయ్య తదితర అనేక మంది టిడిపి జనసేన,బిజెపినాయకులు నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చారు.

3 జెండాలు కలిసి
వచ్చినా,30 మంది వచ్చినా గెలిచేది మేమే

పిచ్చ మాటలు మాట్లాడి గౌరవం పోగొట్టుకోవద్దు పవన్

ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

పెంటపాడు, మేజర్‌న్యూస్: పెంటపాడు మండలం పడమర విప్పర్రులో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ప్రజల దగ్గరకు వెళు ంటే వారి స్పందన చాలా అద్భుతంగా ఉందని, ఇది నా ఏడవ ఎన్నికలు ఇవి ప్రజలే ఎదురొచ్చి సంతోషం వ్యక్తం చేస్తున్న పరిస్థితి ఏర్పడిందని కుడి సత్యనారాయణ అన్నారు. పవన్ కళ్యాణ్ ఒక సిద్ధాంతం లేని వ్యక్తి అని ప్రజలు జగన్మోహన్ రెడ్డి పట్ల హర్షం వ్యక్తం చేస్తుంటే పవన్ మాత్రం అక్కసు వెళ్లగక్కు తున్నాడు. చంద్రబాబు స్క్రిప్ట్ చదవడం తప్ప పవన్ కి సొంత తెలివి లేదు. కాపులకు తలవంపులు తెచ్చి, వారిని తాకట్టు పెట్టేసాడు. పవన్ కి కావాల్సింది సీట్లు కాదు నోట్లు. దానికోసం ఇంకా సీట్లు తగ్గించుకోమన్నా తగ్గించుకుంటాడని పవన్ పై ఘాటైన విమర్శలు చేశారు. డబ్బు తప్ప ఇంకో ఆలోచన పవన్ కి లేదని తాడేపల్లిగూడెంలో పోటీ చేస్తున్న అభ్యర్థి కూడా నేను గెలిస్తే వైసీపీ లోకి వెళ్లిపోతానని నాకు ఓటెయ్యండని చెప్తున్నారని బొలిశెట్టిపై సెటైర్లు వేశారు. రోజు రోజుకు పవన్ గ్రాఫ్ పడిపోతుంది. సినిమాలో డైలాగ్స్ చెప్పినట్లు కాదు. ఇది సినిమా కాదు. పిచ్చపిచ్చ మాటలు మాట్లాడితే గౌరవం పోతుందని పవన్ కు సూచించారు. 3 జెండాలు కలిసి వచ్చిన 30 జెండాలు కలిసొచ్చిన ప్రజలకు కనిపించేంది ఒకే ఒక్క జెండా అది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా అని,దేవాదాయ శాఖను గండి కొట్టింది చంద్రబాబు నాయుడే అని, దేవాదాయ శాఖలో వంశపారంపర్య పౌరోహిత్యం పునరుద్ధరించి, వారి జీతాలు పెంచాం అని ప్రభుత్వం చేసిన సేవలను తెలియజేశారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా పెద్దఎత్తున దేవాలయాలు అభివృద్ధి చేయడం జరిగింది. 10వేలు పైపడి దేవాలయాలకు దూపదీప నైవేద్యం ప్రవేశ పెట్టడం జరిగింది. సీజీఎఫ్ నిధుల నుండి 6వేలు కోట్లు దేవాలయాల అభివృద్ధికి వినియోగించాం. 1700 కోట్లు పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. 60 మంది అసిస్టెంట్ ఇంజనీర్లను తీసుకున్నామని రానున్న కాలంలో మరోసారి జగన్ను ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలను కోరారు.

ఎమ్మెల్యే డిఎన్ఆర్ నామినేషన్తో జనసంద్రంగా మారిన కైకలూరు

కైకలూరు, మేజర్ న్యూస్ : కైకలూరు నియోజకవర్గ వైఎస్సార్ సిపి అసెంబ్లీ అభ్యర్థిగా దూలం నాగేశ్వరరావు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జనసంద్రం సాక్షిగా సోమవారం నామినేషన్ దాఖలు చేశారు.ముందుగా కైకలూరు పట్టణం ఏలూరు రోడ్ లోని వైసీపీ కార్యాలయం నుండి కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి దూలం నాగేశ్వరావు, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్సి జయమంగళ వెంకటరమణతో కలిసి బయలుదేరి తాలూకా సెంటర్ వరకు డప్పు, వాయిద్యాల మధ్య , బాణా సంచాలతో ర్యాలీగా తరలివెళ్లి తాసిల్దార్ కార్యాలయం నందు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కే భాస్కర్ కి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ ర్యాలీలో దాదాపుగా 10 వేల మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.నామినేషన్ అనంతరం మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే డీఎన్ఆర్ మాట్లాడుతూ ఇప్పుడు పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ కరోనా సమయంలో ఎక్కడా కాన రాలేదన్నారు.ఇప్పుడు కామినేనికి ప్రజల్లో ఆదరణలేదని తెలుసుకుని వైసీపీలో ఉన్న ప్రజాప్రతినిధులను డబ్బు సంచులతో మభ్యపెడుతున్నారని మండిపడ్డారు.

చింతమనేని నామినేషన్‌కి వేలాదిగా తరలివచ్చిన
ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు

పెదవేగి,మేజర్‌న్యూస్:సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా దెందులూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ దెందులూరు ఎమ్మార్వో కార్యాలయంలో సోమవారం తన నామినేషన్ దాఖలు చేశారు.పసుపుసైన్యంకదంతొక్కింది.

రామదండులాతెలుగు తమ్ముళ్ళు వెంట రాగా,ఉదయం తొమ్మిదిగంటలకు పెదవేగి మండలం దుగ్గిరాలలోనిస్వగృహంనుంచి బయలుదేరిన చింతమనేని ప్రభాకర్కు కుమార్తె చింతమనేని ప్రణతి హారతి ఇవ్వగా కుమారుడు ప్రేమ్ కొబ్బరికాయకొట్టిన అనంతరం గ్రామంలోనిఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం హోసన్నా ప్రార్థనా మందిరంలో ప్రార్థనలు చేశారు. ఆపైర్యాలీగా బయలుదేరిన ప్రభాకర్ స్వగ్రామం దుగ్గిరాలలో కలియతిరిగి, మీ ఇంటి బిడ్డను,. నామినేషన్ వేస్తున్నాను. ఆశీర్వదించ మని కోరుతూముందుకుసాగారు.

అక్కడ నుంచి బయలుదేరిన ప్రభాకర్కు అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. ఏలూరు ఫైర్ సెంటర్, పాతబస్టాండ్, ఆశ్రం ఆస్పత్రి మీదుగా దెందులూరు చేరుకున్న ఆయన దెందులూరు తహసీల్దారు కార్యాలయంలో ఎన్నికలఅధికారి,జిల్లాసంయుక్తకలెక్టర్ బి.లావణ్యవేణికి నామినేషన్ పత్రాలను అందించారు.

ప్రతి కుటుంబానికి
జగనన్న సంక్షేమ పథకాలు

ఎన్నికల ప్రచారంలో మంత్రి తానేటి వనిత

ద్వారక తిరుమల,మేజర్‌న్యూస్: గోపాలపురం నియోజకవర్గం ద్వారక తిరుమల మండలంలో బుట్టాయి గూడెం గ్రామం నుండి సోమవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన నియోజకవర్గ వైయస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర హోం మంత్రి డాక్టర్ తానేటి వనిత గ్రామంలో వీధి,వీధిన ఎన్నికల ప్రచారం అనంతరం మండలంలోని నారాయణ పురం , గుల్లపాడు ప్రతి గ్రామంలో అడుగడుగునా హారతులు, పూలమాలలు, శాలువాలతో సత్కారం చేస్తూ ద్వారక తిరుమల మండలం ప్రజలు బ్రహ్మరథం పట్టారు.ఆమె మాట్లాడుతూ జగనన్న పాలనలో ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ అందించామన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలను తీసుకొచ్చి గడప వద్దనే సంక్షేమ పాలనను అందించామన్నారు.జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికి కనీసం ఒక్క పథకమైన అమలయింది.మీ కుటుంబాల్లో మంచి జరిగిందనుకుంటేనే ఓటు వేయమని ధైర్యంగా చెప్పిన నేత సీఎం జగన్ ఒక్కరే అన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను జగనన్న మళ్ళీ అధికారం చేపట్టగానే వెంటనే తీరుస్తామని హామీ ఇచ్చారు.ఇప్పుడు జరగబోయే ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు మధ్యన యుద్ధం జరుగుతుంటే.. పేదల తరపున జగన్ పోరాడుతున్నారన్నారు.

మళ్లీ జగనన్ననును ముఖ్యమంత్రిని చేసుకుందాం... చక్కని సంక్షేమ పాలనను పొందుదామని పిలుపునిచ్చారు.జగనన్నఒక్కరే సింహంలా సింగిల్‌గా వస్తుంటే..ప్రతిపక్షాలు అన్నీ కలిసి గుంపులుగా వస్తున్నాయన్నారు.సీఎం జగన్‌మోహన్‌రెడ్డిఅందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలన్న, ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు చేరాలన్నా మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలన్నారు.తాను గోపాలపురం ఆడపడుచు అని..ఫ్యాను గుర్తుపై ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ద్వారకా తిరుమల మండల స్థానిక ప్రజాప్రతినిధులు,నియోజకవర్గ వైయస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థి గుడాల గోపి ఆధ్వర్యంలో
15 కుటుంబాలు పార్టీలో చేరిక

పాలకొల్లు,మేజర్‌న్యూస్: మండలం లంకలకోడేరు గ్రామానికి చెందిన 15 కుటుంబాలకు పైగా జగనన్న పరిపాలన విధానం నచ్చి పాలకొల్లు నియోజకవర్గం ఇంచార్జ్ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాల రావు గోపి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకుని సాధనంగా పార్టీలో ఆహ్వానించారు.

బ్యాంకులలో అధిక నగదు లావాదేవీలపై ప్రత్యేక దృష్టి

ఎరానున్న 20 రోజులు
ఎన్నికల అధికారులకు పరీక్షా కాలం
మరింత నిఘా అప్రమత్తతో పనిచేయాలి
రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్

ఏలూరు, మేజర్‌న్యూస్ : బ్యాంకులలో అధిక మొత్తంలో జరిగే నగదు లావాదేవీలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ఆర్థిక లావాదేవీలు, ఖర్చులు, ఇతర వ్యయాలపై నిఘా ఉంచాలని రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్ అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో వివిధ ఎన్నికల విభాగాల నోడల్‌అధికారులు,వ్యయ పరిశీలకులతో సమీక్షించారు.ఈసందర్భంగా నీనా నిగమ్ మాట్లాడుతూ ముఖ్యంగా బ్యాంకులలో అధిక నగదు మొత్తాల లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా యంత్రంగం అంతా అప్రమత్తంగా పనిచేస్తున్నప్పటికీ మరింతనిఘా అవసరమని ఆమె అభ్భిప్రాయపడ్డారు. ఏదైనా నగదు, ఇతరవస్తువులు పట్టుబడినప్పుడు అందుకు సంబందించిన దర్యాప్తు వేగవంతంగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు. పోస్టల్ ఆర్డర్లు,యుపిఐపేమెంట్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించా లన్నారు.మద్యం రవాణా సమయంలో సక్రమమైన సమయంలో చేరవలసిన చోటుకు చేరిందా లేదా అన్నది పరిశీలించాలన్నారు. జిల్లాలోని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి, మే, 13న నిర్వహించే సాధారణ ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. బ్యాంకులలో పెద్ద మొత్తంలో డిపాజిట్స్, నగదు ఉపసంహరణలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కడైనా అనుమానాస్పద కేసులు గమనిస్తే, వెంటనే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. ఎస్.ఎస్.టి., ఎఫ్.ఎస్.టి, టీములు చురుగ్గా పనిచేయాలన్నారు. సోషల్ మీడియా లో అభ్యర్థుల అంశాలపై కూడా దృష్టి సారించాలన్నారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో 16.35 లక్షలమంది ఓటర్లు ఉన్నారని, అందుకు అనుగుణంగా 1744 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు. తనిఖీలలో పట్టుబడిన నగదు, తదితరాలకు సంబంధించి, వ్యక్తులు సరైన ఆధారాలు సమర్పించినట్లైతే వారికి సదరు నగదు, వస్తువులు అప్పగించడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఇంతవరకు రూ. 13. 54 కోట్ల విలువైన నగదు, బంగారం, మద్యం సీజ్ చేయడం జరిగిందన్నారు. అందులో రూ. 198. 92 లక్షలనగదు,రూ. 10. 17కోట్ల విలువైన బంగారం, వెండి , తదితరాలు, రూ. 121. 73 లక్షల విలువైన 38 వేల 998 లీటర్ల మద్యం స్వాధీనం చేసున్నారన్నారు. సి.విజిల్‌కు సంబందించిన 329 ఫిర్యాదులు పరిష్కరించడం జరిగిందన్నారు. 415 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి, మైక్రో అబ్సర్వర్లను నియమించి మొదటి విడత శిక్షణా కార్యక్రమాన్ని పూర్తి చేశామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద సిఆర్‌పి ఎఫ్ సిబ్బందితో భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని, పోలింగ్ సరళిని కూడా వీడియోగ్రఫీ చేస్తామన్నారు. జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో అంతర రాష్ట్ర, జిల్లాల సరిహద్దుల వద్ద 8 చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పెట్రోలింగ్ టీంలు, మొబైల్ చెక్ పోస్టులను నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి డి.పుష్పమణి, అదనపు ఎస్పీఎన్ . సూర్యచంద్రరావు,జిల్లాపరిషత్ సీఈఓ కె.సుబ్బారావు, జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్,ఎల్.డి. ఎం.నీలాద్రి, ఇన్ కం టాక్స్, వాణిజ్య పన్నులు, అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు, సి. విజిల్ నోడల్ అధికారి ఎన్.ఎస్.కృపావరం,ఉప రవాణా కమీషనర్ ఎస్. శాంతకుమారి, ప్రభృతులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ పర్యటన వాయిదా

ఏలూరు, మేజర్‌న్యూస్: జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సోమ వారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో జరగాల్సిన ఎన్నికల ప్రచార సభలు వాయిదా పడ్డాయి. ఆయన పర్యటనకు అవాంతరం ఏర్పడింది. పవన్ కళ్యాణ్ ప్రయాణించాల్సిన హెలికాప్టర్ లో సాంకేతికత సమస్య తలెత్తింది.పవన్‌కళ్యాణ్ హెలికాప్టర్ లో కూర్చొన్న తరవాత టేకాఫ్ సమయంలో ఇంజిన్ లో సమస్య తలెత్తింది.పిఠాపురం నియోజక వర్గం నుంచి తాడేపల్లిగూడెం, ఉంగుటూరు సభలకు రావా ల్సి ఉండగా ఈ అవాంతరం ఏర్పడింది. ఫలితంగా తాడేపల్లిగూడెం, ఉంగుటూరు సభలు వాయిదా వేసినట్టు జనసేన నాయకులు ప్రకటించారు. ఆ రెండు నియోజక వర్గాలలో సభలను మరొక రోజు నిర్వహిస్తారన్నారు.

సూర్య
www.suryaa.com
పశ్చిమ గోదావరి
మంగళవారం
23 ఏప్రిల్ 2024

వికర్స్ కాలనీలో 50 మంది జనసేనలో చేరిన వైసీపీ నాయకులు

తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్: స్థానిక వికర్స్ కాలనీకి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు సోమవారం జనసేన పార్టీలో చేరారు. బొలిశెట్టి శ్రీనివాస్ నివాసం వద్ద మేడపాటి చెల్లారెడ్డి ఆధ్వర్యంలో గంధం సత్తిబాబు, కాసిన శ్రీనివాస్, సోపేటి జానీ, శివ, కృష్ణ లతోపాటు 50 మంది వైఎస్ఆర్సిపి నుంచి జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో వైఎస్ఆర్సిపి మొత్తం ఖాళీ అవుతుందని ఆ పార్టీపై ఇటు నాయకులలోను, ప్రజల్లోనూ విశ్వాసం లేదన్నారు. మూడు వంతులు వైసీపీ నాయకులు జనసేనలోకి వచ్చారని మరికొందరు వచ్చేందుకు ఎదురుచూస్తున్నారు అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించలేని వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలే సాగనంపేందుకు చూస్తున్నారన్నారు. పవన్ బహిరంగ సభకు యువత పెద్ద ఎత్తున తరలి వస్తుందని వారందరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

నిత్యాన్నదాన ట్రస్ట్‌కు విరాళాలు

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయ ఒకుళ మాత నిత్య అన్నదాన ట్రస్ట్ కు వేరు వేరుగా ఇద్దరు భక్తులు రూ2లక్ష 26వేల 232లు విరాళం సమర్పించారు.భక్తులు కామవరపు కోట గ్రామానికి చెందిన ఘంటా పవన్ కుమార్ కుటుంబ సభ్యులు, మరియు విజయరాయికి చెందిన దేవినేని వాసవి రాణి కుటుంబ సభ్యులు ఆదివారం ఉదయం స్వామి అమ్మవార్లను దర్శించుకుని తమ పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ ఆఫీస్ వద్ద నిత్యాన్నదాన భవనము వద్ద విరాళాలను అందించారు.ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు,సూపర్డెంట్ డి వి యన్ రాజు దాత కు అన్నదానం బాగుండును శ్రీవారి ప్రసాదాలను అందించి దాతను అభినందించారు.

గరికిపాటి సేవలు ఆదర్శనీయం

కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్

కైకలూరు,మేజర్‌న్యూస్ :వేసవికాలంలో నీటి ఎద్దడిని అదిగమించేందుకు ప్రజా దాహార్తిని తీర్చాలనే లక్ష్యంతో గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా గ్రామాల్లోని ప్రజలకు నీటి సరఫరా చేయడం ఎంతో అభినందనీయం అని ఎన్టీఏ కూటమి అభ్యర్థి డా. కామినేని శ్రీనివాస్ అన్నారు. సోమవారం గరికిపాటి రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన వాటర్ ట్యాంకర్ ను కామినేని ప్రారంభించారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ గరికిపాటి కుటుంబం చేస్తున్న సేవలు ఆదర్శనీయం అని వేసవిలో స్వచ్ఛమైన నీటిని అందించడం ఎంతో మంచి కార్యక్రమం అని ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ ప్రారంభించాలన్నారు. నేటి తరానికి కావాల్సింది... రాజకీయాలు కాదని సేవా మార్గంలో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మంచి నీటి సౌకర్యాన్ని అందించే ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. అనంతరం గరికిపాటి రాంబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో చాలా గ్రామాల్లో నీటి సమస్య అధికంగా ఉందని వేసవిలో మంచినీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. అలాంటి వారికి నీటిని అందించాలనే సద్దుద్దేశ్యంతోనే ట్యాంకర్లు తయారు చేయించడం జరిగిందని ప్రతి గ్రామానికి మా వంతు సహకారం నీరు పంపిస్తామని అన్నారు. అలాగే వివిధ శుభకార్యాలకు కూడా ట్యాంకర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అనంతరం కామినేని శ్రీనివాస్ సమక్షంలో గరికిపాటి రాంబాబు, రాజా ఆధ్వర్యంలో పలువురు యువకులు జనసేన కండువా కప్పుకున్నారు. వీరికి కామినేని పార్టీ కండువా కప్పి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మైగాపుల రామాంజనేయులు, అన్నం మణికంఠ, హనుమకొండ తరుణ్, వేల్పూరి కృష్ణ ప్రసాద్, కన్నా రామయ్య, కొండూరి మనోజ్కుమార్, మన్యం నాగేంద్ర, పామర్తి రాంబాబు, ఏఈ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

హోం ఓటింగ్ సద్వినియోగం చేసుకోవాలి

దరఖాస్తు చేసుకునేందుకు నేడే తుది గడువు

ఏలూరు,మేజర్‌న్యూస్ : పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వినియోగించుకోలేనివారు "హోం ఓటింగ్ " సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు.
పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకోలేని విభిన్న ప్రతిభావంతులు, నడవలేని పరిస్థితిలో ఉన్నవారు, 85 సంవత్సరాల వయస్సు దాటిన వృద్దులు వారి కోసం "హోం ఓటింగ్ " ద్వారా ఇంటి వద్ద నుండి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. దీని కోసం అర్హులైన అభ్యర్థులకు ఇంటింటికి వెళ్లి ఈ నెల 15 నుంచి 23 వ తేది వరకు బి ఎల్ ఓ లు సంబందిత ఫారం-12 (డి) దరఖాస్తులను అందచేయడం జరిగిందన్నారు. అదే విధంగా వాటిని ఈ నెల 21 నుంచి 23వ తేది వరకు సంబందిత సెక్టరల్ ఆఫిసర్లు ఆయా ఇళ్ళకు వెళ్లి వాటిని స్వయముగా పరిశిలించడం జరుగుతుందన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులను ఈనెల 23 వతేదీలోగా తిరిగి వారికి అందించాలన్నారు. దరఖాస్తులను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పరిశీలించి, అర్హతను పరిశీలించి అర్హత కలిగిన వారికి మే, 2వ తేదీ నుండి 5వ తేదీ లోగా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు ఇంటి వద్ద ఓటు వేయు అవకాశం కల్పించబడుతున్నారు. సదరు "హోం ఓటింగ్ " ప్రక్రియ ఎన్నికల ప్రిసైడింగ్ మరియు ఇతర ఎన్నికల అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, బీఎల్ ఓ లు, సెక్టార్ అధికారులు మరియు పార్టీల ఏజెంట్ల సమక్షంలో వీడియోగ్రఫీ ద్వారా ఓటింగ్ జరుగుతుందన్నారు.

షర్మిల చేతులు మీదుగా
బి ఫారం అందుకున్న కాంగ్రెస్ అభ్యర్థి

నర్సాపురం,మేజర్‌న్యూస్: ఏపీ పీసీసీ అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి చేతుల మీదుగా నరసాపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కానూరి ఉదయభాస్కర కృష్ణ ప్రసాద్ అలియాస్ బుజ్జి కాంగ్రెస్ పార్టీ బీఫామ్ అందుకున్నారు. సోమవారం నంద్యాల గాజులపల్లిలో బీఫామ్ పత్రాన్ని అందుకున్నట్లు బుజ్జి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. వైసీపీ పాలనలో ఈ రాష్ట్రం అప్పుల పాలు అయిందని, సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దివాల తీ యించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి పూర్వ వైభవం వస్తుందని, షర్మిల నాయకత్వంలో పార్టీ బలోపేతం అవుతున్నట్లు ఆయన తెలిపారు.

వైసీపీలో చేరిన టిడిపి సీనియర్ నేత యెగ్గిన నాగబాబు

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్బీ పట్టణంలో కూటమికి కోలుకోలేని రీతిలో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ వ్యవస్థాపకులు ఎగ్గిన నాగబాబు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ సమక్షంలో చేరారు. మహిళలు, యువకులు, పెద్దల్లోనూ నాగబాబు కు మంచి గుర్తింపు ఉంది. ఈ కార్యక్రమంలో కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ నాగబాబు తాడేపల్లిగూడెం పట్టణం తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ గానూ పని చేశారన్నారు.నేడు నియోజకవర్గంలో నేర ప్రవృత్తి కలిగిన అసాంఘిక శక్తులన్నీ ఏకమై ఈ ఎన్నికల్లో జులుం ప్రదర్శించాలని ప్రయత్నిస్తున్నాయని ధ్వజమెత్తారు. సంక్షేమం, అభివృద్ధి, శాంతి భద్రతలను కోరుకునే వారంతా ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు తనకు అండగా నిలబడేందుకు ముందుకు రావాలని మంత్రి కొట్టు కోరారు. రౌడీలు, గుండాలు, పేకాటరాయుళ్లు, సెటిల్మెంట్ గ్యాంగులు రెచ్చిపోవాలని చూస్తే అలాంటి వారిని నిర్దాక్షిణ్యంగా అణచివేస్తానని హెచ్చరించారు. వైసీపీలో చేరిన నాగబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేద ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పసల కనక సుందరరావు, టౌన్ ప్రెసిడెంట్ గుండు భోగుల నాగు, కొలుకులూరి ధర్మరాజు, ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, కైగాల శ్రీనివాస్, చీకటిమిల్లి మంగరాజు, చెన్నా జనార్దన్ రావు, కొట్టు నాగేంద్ర, గుండుమోగుల సాంబయ్య, కొలనువాడ సత్యనారాయణ రాజు (దత్తుడు), కొట్టు తాతాజీ, కొట్టు సూరిబాబు, కొట్టు విశాల్, తదితరులు పాల్గొన్నారు.ల

భారీ ర్యాలీతో ఉమ్మడి అభ్యర్థి నామినేషన్

నరసాపురం, న్యూస్ : తెలుగుదేశం బిజెపి బల్పరిచిన జనసేన పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బొమ్మిడి నాయకర్ అభిమానుల భారీ ర్యాలీతో నామినేషన్ వేశారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయం నుండి జనసేన పార్టీ కార్యాలయం నుండి నియోజకవర్గ జనసేన, టిడిపి, బిజేపి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డిఓ అచ్యుత అంబరీష్ కు నామినేషన్ అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు జనసేన అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త కొత్తపల్లి సుబ్బరాయుడు, టిడిపి ఇంఛార్జి పొత్తూరి రామరాజు మాజీ శాసన మండలి చైర్మన్ ఎం ఏ షరీఫ్ మాజీ శాసన సభ్యులు బండారు మాధవ నాయుడు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీ కృష్ణ (చిన్నా) తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ కృష్ణా జిల్లా కేబినెట్ కార్యదర్శిగా ముత్యాల రామారావు

పాలకొల్లు, మేజర్‌న్యూస్: పాలకొల్లుకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ ముత్యాల రామారావు లయన్స్ ఇంటర్నేషనల్ 316డి గా పిలువబడే లయన్స్ (కృష్ణా) జిల్లాకు కేబినెట్ సెక్రటరీగా నియమితులయ్యారు. 2024-25 సంవత్సరానికి 316డి జిల్లా గవర్నర్ గా ఎన్నికైన గద్దె శేషగిరి తన నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. కృష్ణా జిల్లా కార్యవర్గంలో అతి ముఖ్యమైన స్థానానికి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి ముత్యాల రామారావుని ఎంపికచేయడం విశేషం. రామారావు గతంలో లయన్స్ కృష్ణా జిల్లాలో వివిధ పదవులు నిర్వహించారు. అనేకమంది గవర్నర్ లకు వారి లోగోల రూపకల్పనలో సహకరించారు. జిల్లా డైరెక్టరీ, గవర్నర్ న్యూస్ లెటర్స్ కు సంపాదకునిగా వ్యవహరించారు. ఉత్తమన్యూస్ లెటర్ ఎడిటర్‌గా మల్టిపుల్ స్థాయిలో అవార్డు అందుకున్నారు. 'మోస్ట్ కమిటెడ్ లయన్ అఫ్ ది డిస్ట్రిక్ట్' వంటి ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు.ప్రస్తుతం పాలకొల్లు మానవత శాఖకు కన్వీనర్ గా వ్యవహరిస్తున్న రామారావు రత్న ప్రింటింగ్ వర్క్స్ అధినేతగా అందరికీ సుపరిచితులు. 30 సంవత్సరాల క్రితం వ్యాపార నిమిత్తం విజయవాడ తరలి వెళ్ళిన రామారావు 5 సంవత్సరాల క్రితం పాలకొల్లు తిరిగి వచ్చారు. పాలకొల్లులో కూడా లయన్స్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న రామారావుని తిరిగి కృష్ణా జిల్లాలో కార్యదర్శిగా నియమించారు.

నాయకర్ కు గోగులమ్మ
ఉత్సవ కమిటీ డిపాజిట్ అందజేత

నర్సాపురం, మేజర్ న్యూస్ :బిజెపి, తెలుగుదేశం బలపరిచిన జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికలలో పోటీ చేసేందుకు కట్టవలసిన సొమ్మును రుస్తుం బాధ గోగులమ్మ ఉత్సవ కమిటీ అందజేసింది. ఈ సందర్భంగా ఆలయంలోప్రత్యేక పూజలు జరిపించి ఎమ్మెల్యే అభ్యర్థి నాయకర్ కు మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు డిపాజిట్ సొమ్మును అందజేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో యాదవ రెడ్డి మహేష్, గోపి పలువురు ఉత్సవకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాలకొల్లులో వాలంటీర్లు రాజీనామా

పాలకొల్లు, మేజర్‌న్యూస్: పాలకొల్లు మండలం, ఎలమంచిలి మండలం లో వాలంటీర్లు రాజీనామాలు చేశారు,

పదో తరగతి ఫలితాలలో భాష్యం ప్రభంజనం

పెనుగొండ, మేజర్ న్యూస్:సోమవారం విడుదల అయిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో పెనుగొండ భాష్యం స్కూల్ కు చెందిన విద్యార్థులు ప్రభంజనాన్ని సృష్టించారని ప్రిన్సిపల్ ఎన్ వి అప్పారావు తెలియజేశారు. పరీక్షకు హాజరైన 63 మంది విద్యార్థులలో ప్రతి విద్యార్థి అసమానమైన ప్రతిభను చాటుతూ మంచి మార్కులు సంపాదించారని తెలియజేశారు. పడాల ఎస్ ఎన్ ఎస్ హర్షిని 588/600, ఇందుగుమల్లీ ఇందు మనస్వి 585/600, దివి ధాత్రి వర్ధన్ 579/600, పడాల గీత మాధురి 577/600, సత్తి లాస్య 575/600 మార్కులను సాధించి టాప్ 5 లో నిలిచారని పరీక్షకు హాజరైన 63 మంది విద్యార్థులలో 27 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులను సాధించడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని తెలియజేశారు. విద్యార్థులను భాష్యం విద్యాసంస్థల అధినేత శ్రీ భాష్యం రామకృష్ణ, భాష్యం విద్యాసంస్థల జోనల్ ఇన్చార్జ్ శ్రీ ఏ శ్రీమన్నారాయణ రెడ్డి , చాంప్స్ ఇంచార్జ్ శ్రీమతి రాణి రోజాజీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయేత సిబ్బంది పాల్గొన్నారు.

ఐఎన్‌టిఎస్ఓలో ప్రతిభ కనబరిచిన
చిన్నతాడేపల్లి శ్రీ చైతన్య విద్యార్థులు

తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా నిర్వహించే ఇంటర్నేషనల్ సెర్చ్ ఒలింపియాడ్ పరీక్షలలో చిన్న తాడేపల్లి శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ కనబరిచి లెనోవా టాబ్, స్మార్ట్ వాచ్లు, గ్లైజ్ వాచ్లు, కైవసం చేసుకున్నారు. నాలుగవ తరగతికి చెందిన మౌనిక శ్రీ దుర్గ ఈ టి ఎస్ ఓ లో లెనోవా ట్యాబ్ తో పాటు బంగారు పతకం కైవసం చేసుకుంది. మూడవ తరగతి కి చెందిన నితిన్ స్మార్ట్ వాచ్ ద్వితీయ బహుమతి గా, సాత్విక్ దామిని, సాత్విక, హరి నాగప్రియ తృతీయ బహుమతిగా గ్లేజ్ వాచీలు తోపాటు బంగారు పథకాలు కైవసం చేసుకున్నారు. పోటీ పరీక్షలలో పాల్గొన్న 226 మంది విద్యార్థులలో 175 మందికి బంగారు, రజిత పథకాలతో పాటు ప్రశంస పత్రాలు గెలుచుకున్నారు. అభినందన సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి ప్రసాద్ మాట్లాడుతూ పోటీ పరీక్షలలో పాల్గొన్న విద్యార్థులలో 77% మంది బహుమతులు కైవసం చేసుకోవడం ఎంతో ఆనందదాయకమని కొనియాడారు. శ్రీ చైతన్య యాజమాన్యం తయారుచేసిన కరికులం పోటీ పరీక్షలకు ఉపకరించే విధంగా తయారు చేయబడిందని, అత్యుత్తమ ఫలితాలు రావడానికి ఈ కరికులం ఆధారమని తెలియజేశారు. ఇంతటి అద్భుత ఫలితాలు కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఏజీఎం సుంకర పార్థసారథి, రీజినల్ ఇంచార్జ్ ఉదయ్ భాస్కర్, రీజినల్ కోఆర్డినేటర్ రామారావు అభినందనలు తెలియజేశారు. ఈ అభినందన సభలో పాఠశాల డీన్ నాగార్జున, సి బ్యాచ్ ఇంచార్జ్ సత్యనారాయణ, ప్రైమరీ ఇన్చార్జ్ స్వరూప, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజీనామాలు చేసి, ఆళ్ల నానికి మద్దతు తెలిపిన వాలంటీర్లు

ఏలూరు, మేజర్ న్యూస్: దేశానికీ ఆదర్శం సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఇంటి వద్దకే సంక్షేమం అందిస్తున్న సేవకులు వాలంటీర్లని, మీ స్వచ్ఛంద రాజీనామా నిర్ణయం అభినంద నీయమని,రానున్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వాలంటీర్లదే కీలక పాత్రని, వాలంటీర్ల త్యాగం వృధా కాదని, వారికీ ఉజ్వల భవిష్యత్ రానుందని, మాజీ ఉప ముఖ్య మంత్రి, వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని అన్నారు. సోమవారం ఎమ్. ఎల్. ఏ క్యాంప్ కార్యాలయం లో 11 డివిజన్, 47,48,49 సచివాలయాల కు చెందిన 20 మంది వాలంటీర్లు స్వచ్ఛంద రాజీనామాలు చేసి, ఆళ్ల నానిని కలసి తమ రాజీనామా విషయం చెప్పి, పార్టీ గెలుపున కు కృషి చేస్తామని తెలిపారు. రాజీనామా చేసిన వాలంటీర్ల నిర్ణయాన్ని ఆళ్ల నాని ప్రశంశించారు. ఈ కార్యక్రమం లో 11 డివిజన్ కార్పొరేటర్ కోయ జయగంగా సత్తిబాబు,ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, మోర్త రంగారావు, ఆలా గణేష్, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు. మరియొక కార్యక్రమం లో 45వ డివిజన్ లో 21 సచివాలయం లో 10 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేసి ఆళ్ల నానిని కలసి తమ మద్దతూ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో 45 డివిజన్ కార్పొరేటర్ ఎమ్.. డి. ఇలియాష్ పాషా పాల్గొన్నారు.

నాల్గవ రోజు నామినేషన్లు నిల్
ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి కె.చెన్నయ్య

తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్: సోమవారం ఆర్డీవో కార్యాలయం ఛాంబరులో నామినేషన్ ప్రక్రియలో భాగంగా ఈ రోజున ఎవరు నామినేషన్ దాఖలు చేసుకోలేదని ఆర్వో తెలిపారు. ఈనెల 18 వ తేదీ నుండి ప్రారంభమైన సార్వత్రిక ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి ఇప్పటివరకు ముగ్గురు అభ్యర్థులు ఒక్కొక్కటి చొప్పున నామినేషన్ల దాఖలు అయ్యాయని ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి కె.చెన్నయ్య పేర్కొన్నారు.

పాలకొల్లులో జై భారత అభ్యర్థి నామినేషన్

పాలకొల్లు, మేజర్‌న్యూస్: పాలకొల్లు నియోజకవర్గం జై భారత్ అసెంబ్లీ అభ్యర్థి బెజవాడ తులసిరావు నామినేషన్ దాఖలు చేశారు, ఊరేగింపుగా వెళ్లి ఆయన అన్యాయులతో మున్సిపల్ కార్యాలయం నందు ఆర్ఓకు పత్రాలను సమర్పించారు,